News paper clippings published in Telugu dailies viz Andhra Jyothi & Sakshi on 15-12-18 about the visit of NBAIR scientists to the Fall Army Worm affected maize fields of Morumpalli & Balijapalli villages in Hindupur div. of AP & the advice of Biocontrol strategies for FAW control to the farmers & Agri. dept staff.

# కత్తెర పురుగుపై ఎన్‌బీఏఐఆర్ శాస్త్రవేత్తల బృందం ఆరా

అనంతపురం అగ్రికల్చర్: ప్రమాదకరంగా మారిన కత్తెరపురుగు (పాల్ ఆర్మీవార్మ్) ఉనికి, ఉధృతి, వ్యాప్తి, వాటి లక్షణాలు తెలుసుకునేందుకు నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చరల్ ఇన్‌సెక్ట్స్ రీసోర్సు(ఎన్‌బీఏఐఆర్) అనే జాతీయ సంస్థకు చెందిన బృందం శుక్రవారం జిల్లాలో పర్యటించింది. బెంగళూరుకు చెందిన ఎన్‌బీఏఐఆర్ సంస్థ ఎంటమాలజీ విభాగం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఏఎస్ మల్లేష్, పాథాలజీ విభాగం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రామానుజం, మైక్రో బయోలజీ సైంటిస్ట్ డాక్టర్ రంగేశ్వరన్‌ల బృందం హిందూపురం ఏడీఏ ఎం.రవిని కలిసి కత్తెర పురుగు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏడీఏతో కలిసి చిలమత్తూరు మండలం మోరంపల్లి, బలిజపల్లి గ్రామాల్లో మొక్కజొన్న పంటను పరిశీలించారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ, చిక్కబళ్లాపూర్ జిల్లాలతో పాటు తర్వాత హిందూపురం డివిజన్‌లోనే కత్తెర పురుగు కనిపించి మొక్కజొన్న పంటపై విధ్వంసం సృష్టిస్తుండటంతో పురుగు ఉనికి, ఉధృతి, వ్యాప్తి, లక్షణాలు, నివారణ చర్యలపై పరిశోధనలు చేస్తున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. కత్తెర పురుగు నివారణ చర్యల్లో హిందూపురం ఏడీఏ ప్రత్యేక కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అనేక రూపాల్లో నివారణ చర్యలు కొనసాగిస్తూనే 'సర్జికల్ స్ట్రైక్స్' పేరుతో వ్యాక్సినేషన్ చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అందులో భాగంగా సమగ్ర పరిశోధనల నేపథ్యంలో జిల్లాకు వచ్చినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు.



మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు వ్యాప్తిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

సాక్షి Sat, 15 December 2018
https://epaper.sakshi.com/c/34876676

# కత్తెర పురుగు నివారణకు కృషి

**చిలమత్తూరు, డిసెంబరు 14:** రెండు రాష్ట్రాల్లో ఓ పక్క రైతులకు మరోపక్క వ్యవసాయాధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పాల్ ఆర్మీ వర్మ్(కత్తెర పురుగు)నివారణ కు పరిష్కారాన్ని త్వరలో కనుగొంటామని శాస్త్రవేత్తలు వెల్లడించారు. బెంగళూరులోని నేషనల్ బ్యూరో అగ్రికల్చర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రీసర్చ్ సెంటర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. శైలేష్, డా.రంగేశ్వరణ్, రామానుజంలు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మొరంపల్లి, బలిజపల్లి గ్రామాల్లో సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలించేందుకు శాస్త్రవేత్తల బృందం శుక్రవారం ఇక్కడికి పర్యటించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలకు హిందూపురం ఏడీఏ రవి, ఏఓ శ్రీలతలు సంయుక్తంగా స్థానిక వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ఇస్తున్న సూచనలను పంటపై ప్రయోగాత్మకంగా రైతుల నుంచి పిచికారి చేయిస్తున్న పద్ధతులను శాస్త్రవేత్తలకు వివరించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న పంటను శాస్త్రవేత్తలు పరిశీలిస్తూ ఎగ్‌పారసైట్, ట్రైకోగామా, ఫ్లోటియోజంను పొలంలోనే విడుదల చేశారు. మెటరైజియం పొలంలో ఎలా పనిచేస్తుందో వ్యవసాయాధికారులతో శాస్త్రవేత్తలు అడిగి తెలుసుకున్నారు. లింగాకర్షక బుట్టలు ఎలా అమర్చాలి వాటి లాభాలను విశ్లేశిస్తూనే అమెరికా నుంచి శాస్త్రవేత్తలు తెచ్చిన టెలినోమస్ రీమస్ కందిరీగలను పొలంలోకి వదిలారు. స్థానికంగా అజ్ఞాస్త్రం పనితనాన్ని పరిశీలించేందుకు శ్యాంపుల్స్‌ను బెంగళూరు నేషనల్ బ్యూరో అగ్రికల్చర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రీసర్చ్ సెంటర్‌కు తీసుకెళ్లారు. చివరగా సర్జికల్ స్ట్రైక్ పేరుతో నాలుగు పద్ధతులను వ్యవసాయ శాఖ అధికారుల ముందుంచి దశలవారీగా తమోమోక్టిన్, చంచోయట్, సైపర్‌మెత్రిన్ రసాయనాల మిశ్రమాలను పిచికారి ద్వారా మొక్కజొన్న సుడిలో ఏ విధంగా పిచికారి చేయాలి అన్న పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓలు, ఏఈఓలు తదితర రైతులు పాల్గొన్నారు.



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ఆంధ్రజ్యోతి Sat, 15 December 2018
https://epaper.andhrajyothy.com/c/34876897